# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 13-01-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత యువశక్తి దేశాన్ని త్వరలో అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తుందని వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ -2025 కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.**
2. **ఆంధ్రప్రదేశ్ హరిత ఇంధన కేంద్రంగా మారనుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
3. **తెలంగాణ అభివృద్ధికి ఎలాంటి భేషజాలు లేకుండా అందరి సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి తెలిపారు.**
4. **పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.**
5. **ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఈరోజు భోగి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు.**

==========================

భారత యువశక్తి దేశాన్ని త్వరలో అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. డిల్లీలో నిన్న జరిగిన "వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ -2025"లో ఆయన మాట్లాడుతూ .... కొత్త తరం పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని ..., ప్రస్తుత యువ శక్తి అన్ని సమస్యలకూ పరిష్కారాలను కనుగొంటుందని అన్నారు. నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే దేశంలోని ప్రతి పౌరుని చురుకైన భాగస్వామ్యం ...., సమష్టి కృషి అవసరమని నరేంద్రమోదీ పేర్కొంటూ .............

..వాయిస్.. 39 సెకన్లు

--------------------------

ఆంధ్రప్రదేశ్ హరిత ఇంధన కేంద్రంగా మారనుందని, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసే దిశగా అడుగులు వేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా నిన్న సహజవాయువు మౌలికవసతుల కల్పన ప్రదర్శన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ... 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన

కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని కర్బన ఉద్గారాలు రహిత రాష్ట్రంగా రూపొందిస్తామని పేర్కొంటూ..

...వాయిస్.. 30 సెకన్లు

-----------------------------

తెలంగాణ అభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు రచించిన 'ఉనిక' పుస్తకాన్ని నిన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావుతోపాటు హరియాణా, ఒడిశా గవర్నర్లు బండారు దత్తాత్రేయ, కంభంపాటి హరిబాబు, కేంద్రమంత్రి బండి సంజయ్, రాష్ట్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా సమష్టిగా కృషిచేయాలని పేర్కొంటూ..

..వాయిస్.. 32 సెకన్లు

-----------------------------

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులో నిన్న ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట మహేష్ కుమార్తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పూర్తి ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్న ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.

-----------------------------

తెలంగాణ లోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగుల సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించాలని ఆ శాఖ మంత్రి ధనసిరి అనసూయ సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రతి నెలా 2, 4వ శుక్రవారాల్లో ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు సమావేశాలు నిర్వహించాలని సూచించారు. దీనికి అనుగుణంగా ఈ నెల నాలుగో శుక్రవారం నిర్వహించే తొలి సమావేశానికి మంత్రి సీతక్క కూడా హాజరుకానున్నారు.

-----------------------------

తెలుగు ప్రజల ప్రధాన పండుగ సంక్రాంతిని ఆంధ్రప్రదేశ్ ...., తెలంగాణా రాష్ట్రాలలో ఈరోజు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. సూర్యుడు ధనూ రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ పండుగను నిర్వహిస్తారు. సంక్రాంతి అంటే నూతన క్రాంతి అని అర్థం. ఈ రోజు నుండి నాలుగు రోజుల పాటు ఎంతో ఆనందంతో జరుపుకునే ఈ పండుగ ..... ఈరోజు మొదటి రోజు భోగి పండుగతో ప్రారంభమవుతుంది. రేపు మకర సంక్రాంతి ...., మూడవ రోజు కనుమ ...., నాలుగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణం అంటారు. మకర సంక్రమణం నుండి ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభమవుతుంది. ఈరోజు భోగి పండుగ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులోని నగరాలు ..., పట్టణాలు ...., ప్రత్యేకించి పల్లె ప్రాంతాలలో ప్రజలు భోగి మంటలు వేస్తున్నారు.

భోగి పండుగలో భాగంగానే చిన్నారులకు భోగి పళ్ళు పోయడం ....,.బొమ్మల కొలువులను తీర్చి దిద్దడం కూడా తెలుగు ప్రజల సాంప్రదాయంగా వస్తోంది.

---------------------------

సంక్రాంతి  పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌టిఆర్ జిల్లాలో కోడి పందాలను అరికట్టడానికి పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి రాజశేఖర్ బాబు తెలిపారు. ప్రజలలో పండుగ సందర్భంగా సాంప్రదాయ క్రీడలపై ఆసక్తి పెంచడానికి పోలీస్ సిబ్బందికి సాంప్రదాయ క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ బాబు మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ..

..వాయిస్.. 31 సెకన్లు

---------------------------

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను వచ్చే ఐదేళ్ళలో సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నిన్న నాగర్ కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిజినెపల్లి మండలం సాయిన్ పల్లి వద్ద 76 కోట్ల రూపాయలతో చేపట్టిన మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ఆయన ప్రారంభించారు. తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి, బిజినెపల్లి మండలం పాలెం, తాడూర్ మండలం ఇంద్రకల్, నాగర కర్నూల్ మండలంలోని శ్రీపురం గన్యాగుల గ్రామాల్లో విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యులు మల్లు రవి తదితర ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

---------------------------

దావోస్‌లో జరిగే ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సు-2025లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మంత్రులు, అధికారులతో కూడిన 8 మంది బృందం పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 20 నుంచి ఐదు రోజుల పాటు జరిగే సదస్సులో ఐటీ మంత్రి లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

---------------------------

అమరావతిలోని క్రీడా నగరంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్లు  ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ కేశినేని శివనాథ్ తెలిపారు. ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్-3 పోటీలను మంగళగిరిలోని ఆంధ్రా క్రికెట్ స్టేడియంలో నిన్న ఆయన ప్రారంభించారు. నెలాఖరులో విజయనగరంలో క్రికెట్ అకాడమీని ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 50 కోట్ల రూపాయలతో విశాఖపట్నం స్టేడియంలో ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్లు శివనాథ్ వెల్లడించారు.

=====================